# సంప్రదాయ ఆర్థిక వృద్ధి.. స్థిరమైన అభివృద్ధి

**మార్చి 24 తరువాయి..**



**గ్రూప్స్ ప్రత్యేకం**
**జనరల్ స్టడీస్**

**6. కింది వాటిలో ఉష్ణమండల గడ్డి భూములు ఏవి?**
1. సవన్నాలు 2. కంపాలు
3. పంపాలు 4. ప్రయరీలు
A) ఒకటి మాత్రమే B) రెండు మాత్రమే
C) మూడు మాత్రమే D) మొత్తం నాలుగు
**సమాధానం: (B)**

**వివరణ:**
- ఉష్ణమండల గడ్డిభూములు: సవన్నాలు – తూర్పు/మధ్య ఆఫ్రికా, కంపాలు–బ్రెజిల్, లానోలు–వెనెజులా
- సమశీతోష్ణ గడ్డిభూములు: ప్రయరీలు – ఉత్తర అమెరికా, పంపాలు – దక్షిణ అమెరికా, వెల్డులు–దక్షిణాఫ్రికా, స్టెప్పీలు – యురేషియా, డౌనులు – ఆస్ట్రేలియా.

**7. కింది పర్యావరణ ఒప్పందాలను, అవి దృష్టి సారించిన అంశాలతో సరిపోల్చండి.**
1. క్యోటో ప్రొటోకాల్ వాతావరణ మార్పులు
2. బాసెల్ కన్వెన్షన్ ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ
3. రామ్‌సర్ కన్వెన్షన్ చిత్తడి నేలల పరిరక్షణ
**పై జతల్లో ఎన్ని సరిగా సరిపోలాయి?**
A) ఒకటి మాత్రమే B) రెండు మాత్రమే
C) మూడు D) ఏదీ కాదు
**సమాధానం: (C)**

**వివరణ:** క్యోటో ప్రొటోకాల్ అనేది వాతావరణ మార్పులపై దృష్టి సారించే అంతర్జాతీయ ఒప్పందం. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం, గ్లోబల్ వార్మింగ్‌ను ఎదుర్కోవడం దీని ప్రాథమిక లక్ష్యం. అందువల్ల జత 1 సరిగా సరిపోలింది.
- బాసెల్ కన్వెన్షన్ అనేది అంతర్జాతీయ ఒప్పందం, ఇది ప్రమాదకర వ్యర్థాలను దేశ సరిహద్దులు దాటి తరలించటం, పారవేయడాన్ని నియంత్రించే లక్ష్యంతో చేసుకున్న ఒప్పందం. ఇది మానవ ఆరోగ్యం, పర్యావరణంపై వాటి ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి ప్రమాదకర వ్యర్థాలను, పర్యావరణ అనుకూలంగా నిర్వహణను ప్రోత్సహిస్తుంది. అందువల్ల, జత 2 సరిగా సరిపోలింది.
- రామ్‌సర్ కన్వెన్షన్ అనేది చిత్తడి నేలల పరిరక్షణ, స్థిరమైన వినియోగాన్ని నొక్కి చెప్పే అంతర్జాతీయ ఒప్పందం. ఇది చిత్తడి నేలల పర్యావరణ విలువను గుర్తిస్తుంది. వాటి పర్యావరణ విధులు, జీవ వైవిధ్యాన్ని కాపాడుకునే లక్ష్యంతో వాటి తెలివైన ఉపయోగాన్ని ప్రోత్సహిస్తుంది. కాబట్టి, జత 3 సరిగా సరిపోలింది. అందువల్ల, ఎంపిక (సి) సరైన సమాధానం.

**8. ఎర్త్ సమ్మిట్ కాన్ఫరెన్స్ నుంచి ఉద్భవించిన 'ఎజెండా–21' ప్రధానంగా దృష్టి సారించే అంశం ఏది?**
A) వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్
B) జీవ వైవిధ్య రక్షణ
C) 21వ శతాబ్దంలో సుస్థిర అభివృద్ధి
D) అటవీ సంరక్షణ, నిర్వహణ
**సమాధానం: (C)**

**వివరణ:** 'ఎజెండా–21' అనేది 1992లో రియో డీజనీరోలో జరిగిన ఎర్త్ సమ్మిట్‌లో ఐక్యరాజ్య సమితి (UN) ఆమోదించిన ఒక సమగ్ర కార్యక్రమం. ఇది ప్రపంచంలోని పర్యావరణ, ఆర్థిక, సామాజిక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన బ్లూప్రింట్. ప్రపంచవ్యాప్తంగా సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం 'ఎజెండా–21' ప్రాథమిక లక్ష్యం. 'ఎజెండా–21' సంప్రదాయ ఆర్థిక వృద్ధి నుంచి స్థిరమైన అభివృద్ధి వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చింది.
- వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ అనేది ప్రత్యేక వాతావరణ మార్పు ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ద్వారా అమలు చేయబడుతుంది. జీవ వైవిధ్య రక్షణ అనేది ప్రత్యేక జీవ వైవిధ్య ఒప్పందం ద్వారా అమలు చేయబడుతుంది. అందువల్ల, ఎంపిక (C) సరైన సమాధానం.

**9. కింది పదాలను వాటి నిర్వచనాలతో సరిపోల్చండి.**
1. బయో డీగ్రేడేషన్ జీవుల ద్వారా సేంద్రీయ పదార్థాల విచ్ఛిన్నం
2. బయో మాగ్నిఫికేషన్ ఆహార గొలుసులో విష పదార్థాలు చేరడం
3. బయోడైవర్సిటీ హాట్ స్పాట్‌లు స్థానిక జాతుల అధిక సాంద్రత కలిగిన ప్రాంతాలు
**పైన పేర్కొన్న జతల్లో ఎన్ని సరిగా సరిపోలాయి?**
A) ఒకటి మాత్రమే B) రెండు మాత్రమే
C) మూడు D) పైవేవీ కావు
**సమాధానం: (C)**

**వివరణ:**
- బయో డీగ్రేడేషన్ అనేది సహజ ప్రక్రియను సూచిస్తుంది. దీని ద్వారా సేంద్రీయ పదార్థాలు, మొక్కల పదార్థం లేదా వ్యర్థ ఉత్పత్తుల వంటివి, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు లేదా కీటకాలు వంటి జీవులచే విచ్ఛిన్నం చేయబడి, కుళ్లిపోతాయి. ఈ ప్రక్రియ పోషకాలను రీసైకిల్ చేసి పర్యావరణానికి తిరిగి అందించడంలో సహాయపడుతుంది. అందువల్ల 1 సరైనది.
- బయో మాగ్నిఫికేషన్ అనేది, ఆహార గొలుసులో పై స్థాయికి వెళుతున్న కొద్దీ, జీవుల కణజాలాల్లో విషపూరిత రసాయనాలు లేదా కాలుష్య కారకాలు వంటి కొన్ని పదార్థాలు ఎక్కువగా కేంద్రీకృతమయ్యే ప్రక్రియను సూచిస్తుంది. అందువల్ల 2 సరైనది.
- బయోడైవర్సిటీ హాట్‌స్పాట్‌లు అనేవి నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాలు. ఈ ప్రదేశంలో స్థానిక జాతులు అధిక సాంద్రతను కలిగి ఉంటాయి. అంటే ఈ నిర్దిష్ట ప్రాంతంలో ప్రత్యేకంగా కనిపించే జాతులు ప్రపంచంలో మరెక్కడా ఇంతగా కనిపించవు. ఈ హాట్‌స్పాట్‌లు వాటి అసాధారణమైన జీవ వైవిధ్యం, పరిరక్షణ విలువకు ప్రత్యేక గుర్తింపు పొందాయి. అందువల్ల 3 సరైనది. అందువల్ల ఎంపిక (C) సరైన సమాధానం.

**10. బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించిన చట్టాల్లో ఏది స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో సివిల్ సర్వెంట్ల ఎంపిక, రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి బహిరంగ పోటీ విధానాన్ని, గవర్నర్ జనరల్ కోసం ప్రత్యేక శాసన విభాగాన్ని ప్రవేశపెట్టింది?**
A) 1853 చార్టర్ చట్టం
B) 1861 ఇండియన్ కౌన్సిల్ యాక్ట్
C) 1892 ఇండియన్ కౌన్సిల్ యాక్ట్
D) 1833 చార్టర్ చట్టం
**సమాధానం: (A)**

**వివరణ:** బ్రిటిష్ రాణి ఎలిజబెత్–I బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో వ్యాపార కార్యకలాపాల నిర్వహణ కోసం 1600, డిసెంబర్ 31న 'చార్టర్' ద్వారా అనుమతిని జారీ చేసింది. ఈ చార్టర్ కాలపరిమితి 15 సంవత్సరాలు. దీన్ని తర్వాతి కాలంలో పొడిగిస్తూ వచ్చారు.
ఈస్టిండియా కంపెనీ, బక్సార్ యుద్ధం (1765)లో విజయం సాధించి 'బెంగాల్ దివానీ అధికారాన్ని' పొందడం ద్వారా ఒక రాజకీయ శక్తిగా ఎదిగింది. ఇది కంపెనీ పాలనకు పునాదైంది. 1765 నుంచి 1773 వరకు ద్వంద్వ ప్రభుత్వం కొనసాగింది.
- భారతదేశంపై బ్రిటిష్ ప్రభుత్వం తన సార్వభౌమాధికారాన్ని రెగ్యులేటింగ్ చట్టం 1773 ద్వారా ప్రకటించింది. అనేక మార్పులతో కంపెనీ పాలన 1858 వరకు కొనసాగింది. 1858 నుంచి 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందే వరకు బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యక్షంగా పాలన సాగించింది.
- కంపెనీని స్థాపించినప్పుడు బ్రిటిష్ రాణి/చక్రవర్తి సర్వాధికారి. కానీ 1773 నాటికి బ్రిటిష్ పార్లమెంటు సార్వభౌమాధికార సంస్థగా అవతరించింది. దీంతో బ్రిటిష్ పార్లమెంటు ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలను నియంత్రించడానికి, చక్కదిద్దడానికి అనేక చట్టాలు చేసింది. అందులో మొదటిది రెగ్యులేటింగ్ చట్టం 1773.
- **రెగ్యులేటింగ్ చట్టం 1773:** దీన్ని భారతదేశంలో మొట్టమొదటి లిఖిత రాజ్యాంగంగా వర్ణిస్తారు.
- బెంగాల్ గవర్నర్ హోదాను బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చారు. మొదటి బెంగాల్ గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్. మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీల నిర్వహణపై బెంగాల్ గవర్నర్ జనరల్‌కు పర్యవేక్షణ అధికారాన్ని కల్పించారు.
- కలకత్తాలోని ఫోర్ట్ విలియం (బ్రిటిష్ వర్తక స్థావరం)లో సుప్రీంకోర్టు ఏర్పాటును ప్రతిపాదించింది. ఇది 1774లో ఏర్పాటైంది.
- **పిట్స్ ఇండియా చట్టం 1784 :** ఈస్టిండియా కంపెనీ విధులను వాణిజ్య, రాజకీయ విధులుగా విభజించి, వాణిజ్య విధులను పూర్తిగా 'కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్'కు, రాజకీయ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యతను 'బోర్డ్ ఆఫ్ కంట్రోల్'కు అప్పగించారు.

**చార్టర్ చట్టం 1813:** కంపెనీకి ఉన్న వ్యాపార గుత్తాధికారాన్ని తొలగించారు. బ్రిటిష్ పౌరులందరికీ భారతదేశంలో స్వేచ్ఛా వ్యాపారాన్ని అనుమతించింది. అయితే కంపెనీ ప్రయోజనాల దృష్ట్యా తేయాకు, చైనాతో వ్యాపారంలోనూ కంపెనీకి ఉన్న గుత్తాధికారం కొనసాగింది.
- మిషనరీల ప్రవేశానికి అవకాశం కల్పించారు. అవి భారతదేశంలో చర్చిలు, ఆస్పత్రులు, విద్యాలయాలను స్థాపించడం ద్వారా మత మార్పిడులకు అవకాశం ఏర్పడింది.

**చార్టర్ చట్టం 1833:** గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్ హోదాను 'గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా'గా మార్చారు. మొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా 'విలియం బెంటింక్'.
- భారతీయ శాసనాలను క్రోడీకరించడానికి ఒక భారతీయ 'లా కమిషన్'ను నియమించారు. దీనికి మొదటి అధ్యక్షుడు లార్డ్ మెకాలే.
- సివిల్ సర్వీస్ నియామకాల్లో బహిరంగ పోటీ పద్ధతిని ప్రతిపాదించారు. కానీ 'కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్' వ్యతిరేకించడంతో అది అమల్లోకి రాలేదు.

**చార్టర్ చట్టం 1853:** బ్రిటిష్ ఇండియాలో సివిల్ సర్వీసు నియామకాలను సార్వజనీన లేదా బహిరంగ పోటీ ద్వారా నియమించే పద్ధతిని ప్రవేశపెట్టారు. అంతవరకూ 'కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్' నియమించేవారు.
- గవర్నర్ జనరల్ కౌన్సిల్ విధులను శాసన, కార్యనిర్వాహక విధులుగా విభజించి, శాసనాలను రూపొందించడానికి 'ఇండియన్ సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్'ను ఏర్పాటు చేశారు. 'సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్'నే మినీ పార్లమెంటు అంటారు. దీంతో భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థను మొదటిసారిగా పరిచయం చేసినట్లయ్యింది.
- భారతదేశంలో వ్యాపార సంస్థగా ప్రారంభమైన ఈస్టిండియా కంపెనీ 1858 నాటికి కేవలం పరిపాలనా సంస్థగానే మిగిలింది. ఇది 1857 సిపాయిల తిరుగుబాటు (లేదా) ప్రథమ స్వాతంత్ర్య పోరాటం తర్వాత రద్దయింది. కంపెనీ స్థానంలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యక్షంగా పాలనాధికారాలను స్వీకరిస్తూ 1858 నవంబర్ 1న ఒక ప్రకటన జారీ చేసింది.

**11. ఎలక్ట్రిక్ కార్లలో ఉపయోగించే బ్యాటరీలకు కింది వాటిలో ఏది ఆవశ్యకమైన మూలకం?**
A) మెగ్నీషియం B) లిథియం
C) సోడియం D) బ్రోమిన్
**సమాధానం: (B)**

**వివరణ:** ఎలక్ట్రిక్ కార్లకు శక్తిని ఇవ్వడానికి అవసరమైన లిథియం–అయాన్ బ్యాటరీల్లో & లిథియం కార్బొనేట్ లేదా లిథియం హైడ్రాక్సైడ్‌ను ఉపయోగిస్తారు.

**12. వార్తల్లో కనిపించే 'కోస్టాక్ రేట్' అనే పదం దేనికి సంబంధించినది?**
A) మనీ మార్కెట్
B) కనీస మద్దతు ధర (MSP)
C) ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (IPO)
D) స్థూల దేశీయోత్పత్తి
**సమాధానం: (C)**

**వివరణ:** ఇది IPO అప్లికేషన్‌కు సంబంధించినది. కాబట్టి, లిస్టింగ్‌కు ముందు పెట్టుబడిదారుడు IPO అప్లికేషన్‌ను కొనుగోలు చేసే రేటును కోస్టాక్ రేటు అంటారు. అందువల్ల, ఎంపిక (C) సరైనది.

కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీసర్కిల్,
హైదరాబాద్



నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

## ఈసీఐఎల్‌లో...

**హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.. దేశవ్యాప్తంగా ఈసీఐఎల్ ప్రాజెక్టు పనుల్లో ట్రైనీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 7
- అర్హతలు: చార్టర్డ్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ల వెరిఫికేషన్ ద్వారా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 13
- వెబ్‌సైట్: https://www.ecil.co.in

## కాటన్ యూనివర్సిటీలో..


**గువాహటిలోని కాటన్ యూనివర్సిటీ రెగ్యులర్ ప్రాతిపదికన టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 167
- అర్హతలు: సంబంధిత విభాగంలో మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి
- విభాగాలు: ఆంత్రోపాలజీ, బోటనీ, ఇంగ్లిష్, మ్యాథ్స్, హిస్టరీ, లా, ఫిజిక్స్, జువాలజీ, కామర్స్, హిందీ, సైకాలజీ
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 2 (హార్డ్ కాపీలు పంపడానికి చివరితేదీ ఏప్రిల్ 8)
- వెబ్‌సైట్: www.cottonuniversity.ac.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్.. తెలంగాణ జాగ్రఫీ, బయాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సామాజిక నిరసన ఉద్యమాల ప్రధాన నమూనాలు ఏవి?



**గ్రూప్స్ ప్రత్యేకం**
**సోషియాలజీ**

**12. మహిళలపై హింసకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి**
i) వన్ స్టాప్ సెంటర్ స్కీమ్ ముఖ్య ఉద్దేశం ప్రైవేట్ ప్రదేశాల్లో హింసకు గురైన మహిళలకు మద్దతు ఇవ్వడం.
ii) ఉజ్వల అనేది అక్రమ రవాణా, రెస్క్యూ, పునరావాసం, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బాధితుల పునరేకీకరణ కోసం ఒక సమగ్ర పథకం.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్లలో ఏది సరైనది?**
A) i మాత్రమే B) ii మాత్రమే
C) రెండు D) ఏదీ లేదు
**జ: C**

**వన్ స్టాప్ సెంటర్ స్కీమ్:** వన్ స్టాప్ సెంటర్‌లు (OSC) ప్రైవేట్, పబ్లిక్ ప్రదేశాల్లో, కుటుంబంలో, సంఘంలో, కార్యాలయంలో హింసకు గురైన మహిళలకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడ్డాయి.
**ఉజ్వల:** అక్రమ రవాణా, రెస్క్యూ, పునరావాసం, ట్రాఫికింగ్, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బాధితుల పునరేకీకరణ కోసం ఉద్దేశించిన ఒక సమగ్ర పథకం.
**స్వధార్ గృహ:** క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళల కోసం ఉద్దేశించిన ఒక పథకం.

**13. బాల్య వివాహాలకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి**
i) 14 ఏళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్న పురుషులపై బాల్య వివాహాల నిషేధ చట్టం కింద కేసు నమోదు చేయబడుతుంది.
ii) POCSO చట్టం 2012 ప్రకారం మైనర్–పెద్దల మధ్య లైంగిక సంబంధం నేరంగా పరిగణించబడుతుంది.
iii) POCSO కింద లైంగిక వేధింపులు నాన్–బెయిలబుల్(విడుదల లేని నేరం)గా గుర్తించదగిన నేరం.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్లలో ఏది తప్పు ?**
A) i, ii మాత్రమే
B) ii, iii మాత్రమే C) i మాత్రమే
D) పైవేవీ కాదు **జ: D**

- **14 ఏళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్న పురుషులపై లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కింద, 14 నుంచి 18 ఏళ్లలోపు బాలికలను పెళ్లి చేసుకున్న వారిపై బాల్య వివాహాల నిషేధ చట్టం– 2006(పీసీఎంఏ) కింద కేసు నమోదు చేస్తారు.** POCSO చట్టం–2012 ప్రకారం మైనర్ – పెద్దల మధ్య సెక్స్ నేరం. మైనర్ సమ్మతిని చెల్లుబాటు అయ్యేదిగా చట్టం గుర్తించదు. POCSO కింద లైంగిక వేధింపు అనేది నాన్–బెయిలబుల్, గుర్తించదగిన నేరం. అంటే పోలీసులు వారెంట్ లేకుండానే అరెస్ట్ చేయవచ్చు. కాబట్టి 14 ఏళ్లలోపు మైనర్ బాలికలకు సంబంధించిన బాల్య వివాహాల కేసుల్లో లైంగిక వేధింపుల ఊహాగానాలు జరుగుతున్నాయి

**14. ప్రకటన (A): బాలకార్మిక (నిషేధం & నియంత్రణ) సవరణ చట్టం 2016 ప్రకారం 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను అన్ని రకాల ఉద్యోగాల్లో నియమించడాన్ని నిషేధించింది.**
**కారణం(R):** బాలకార్మిక (నిషేధం & నియంత్రణ) సవరణ చట్టం ప్రకారం అన్ని షెడ్యూల్‌లో యుక్తవయస్సులోని (14–18 సంవత్సరాలు) ఉపాధిని నిషేధించింది.
**దిగువ ఇచ్చిన కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంపిక చేయండి**
A) A, R రెండూ నిజం, R అనేది A కి సరైన వివరణ
B) A, R రెండూ నిజం, R అనేది Aకి సరైన వివరణ కాదు
C) A మాత్రమే నిజం
D) R మాత్రమే నిజం **జ : D**

- 2016లో బాల కార్మిక (నిషేధం & నియంత్రణ) సవరణ చట్టం 2016 ద్వారా షెడ్యూల్ చేసిన ప్రమాదకర వృత్తులు, ప్రక్రియల్లో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను అన్ని ఉద్యోగాల్లో నియమించడాన్ని నిషేధించడంతో పాటు కౌమారదశలో ఉన్న వారి (14–18 సంవత్సరాలు) ఉపాధిపై నిషేధానికి సంబంధించిన నిబంధనలతో ఈ చట్టం 2016లో సవరించబడింది.

**15. వలసలకు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి**
i) అంతర్జాతీయ మైగ్రేషన్ ఔట్‌లుక్ 2022 నివేదికను అంతర్జాతీయ వలస విధానాలపై ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విడుదల చేసింది.
ii) ఇంటర్నేషనల్ మైగ్రేషన్ ఔట్‌లుక్ ప్రకారం భారతీయ విద్యార్థులు మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల జనాభా కంటే తక్కువ బస రేటును కలిగి ఉంటారు.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?**
A) i మాత్రమే B) ii మాత్రమే
C) రెండు D) ఏదీ లేదు
**జవాబు : D**

- ఇంటర్నేషనల్ మైగ్రేషన్ ఔట్‌లుక్ 2022, అంతర్జాతీయ వలస విధానాలపై ఒక నివేదికను ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో–ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (OECD) విడుదల చేసింది. OECD దేశాల్లో విదేశీ విద్యార్థుల్లో చైనా (22%), భారతదేశం (10%) విద్యార్థులు అత్యధికంగా ఉన్నారు. ప్రపంచ జనాభాలో 20–29 ఏళ్ల మధ్య వయసున్న దాదాపు మూడో వంతు మంది ఈ రెండు దేశాల్లో నివసిస్తున్నారు. భారతీయ విద్యార్థులు మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల జనాభా కంటే ఎక్కువ బస రేటును కలిగి ఉంటారు.

**16. భారతదేశంలోని బాల కార్మికులకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి**
i) చివరిగా అందుబాటులో ఉన్న సెన్సస్ 2011 ప్రకారం, భారతదేశంలో 15.0 మిలియన్ బాల కార్మికులు ఉన్నారు.
ii) నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్ట్ 2022 ప్రకారం, 2021లో దాదాపు 982 కేసులు బాల కార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986 కింద నమోదయ్యాయి.
iii) చైల్డ్ లేబర్ (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986 కింద నమోదైన అత్యధిక కేసులు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయి.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?**
A) i, iii B) ii
C) ii, iii D) పైవన్నీ
**జ: B**

- చివరిగా అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో 10.1 మిలియన్ బాల కార్మికులు ఉన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్ట్ 2022 ప్రకారం, 2021లో, బాల కార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986 కింద దాదాపు 982 కేసులు నమోదయ్యాయి, తెలంగాణలో అత్యధిక కేసులు నమోదయ్యాయి, ఆ తర్వాత అసోం ఉంది. వలస వచ్చిన పిల్లలపై COVID–19 ప్రభావంపై భారతదేశంలోని Aide et Action అధ్యయనంలో మొదటి వేవ్ COVID–19 మహమ్మారి తర్వాత ఇటుక తయారీ పరిశ్రమల్లో పని చేసే తల్లిదండ్రులతో కలిసి వచ్చిన పిల్లల సంఖ్య రెండు రెట్లు పెరిగింది.

**17. స్త్రీలపై హింసకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి**
i) మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 22 న జరుపుకొంటారు.
ii) మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని డిసెంబర్ 2005 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (UNGA) స్థాపించింది.
iii) డొమినికన్ రిపబ్లిక్ నుంచి ముగ్గురు రాజకీయ కార్యకర్తలు అయిన మీరాబల్ సోదరీమణుల జ్ఞాపకార్థం మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకొన్నారు.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?**
A) i, iii B) i, ii
C) iii D) పైవన్నీ
**జ: C**

- మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం (IDEVAW) ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 25న జరుపుకొంటారు. మహిళలు బాలికలపై హింసపై అవగాహన పెంచడం, మహిళలపై హింసను అంతం చేయడం దీని లక్ష్యం. మహిళలపై హింసకు వ్యతిరేకంగా నిరోధించడం సాధ్యమవుతుందని కూడా ఇది చూపిస్తుంది. మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని డిసెంబర్ 1999లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (UNGA) ఏర్పాటు చేసింది. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన ముగ్గురు రాజకీయ కార్యకర్తలు అయిన మీరాబల్ సోదరీమణుల జ్ఞాపకార్థం ఈ రోజును స్మరించుకుంటారు. 1960 లో రాఫెల్ ట్రుజిల్లో నియంతృత్వం (1930–1961) సమయంలో వారు దారుణంగా హత్య చేయబడ్డారు.

**18. కింది లక్షణాలను పరిగణించండి**
i) అధికారిక రాజకీయ సంస్థలతో అసంతృప్తి
ii) పౌర సమాజంలో హింస పెరిగింది
iii) ప్రజా వస్తువులు, సేవలను అందించడంలో రాష్ట్రం సాధించిన విజయం
iv) కొత్త సామాజిక, రాజకీయ శక్తుల ఆవిర్భావం
**పైన పేర్కొన్న వాటిలో సామాజిక నిరసన ఉద్యమాల ప్రధాన నమూనాలు ఏవి?**
A) i, ii, iv మాత్రమే
B) ii, iii, iv మాత్రమే
C) i, ii, iii మాత్రమే
D) పైవన్నీ **జ: A**

- భారతదేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో, నిరసన ఉద్యమాల కొన్ని లక్షణాలు నమూనాలు ఉన్నాయి. ప్రధాన నమూనాలను కింది విధంగా గుర్తించవచ్చు:
1) అధికారిక రాజకీయ సంస్థల పట్ల అసంతృప్తి, 2) పౌర సమాజంలో పెరిగిన హింస 3) ప్రజా వస్తువులు, సేవలను అందించడంలో రాష్ట్రం వైఫల్యం 4) కొత్త సామాజిక, రాజకీయ శక్తుల ఆవిర్భావం 5 ) బలవంతం, వసతి, అణచివేత రూపంలో రాష్ట్రాల ప్రతిస్పందన.

**19. విశాఖ V/s రాజస్థాన్ రాష్ట్రం & ఇతర కేసులు, మొదటిసారి లైంగిక వేధింపులకు సంబంధించి, స్పష్టంగా, చట్టబద్ధంగా నిర్వచించబడ్డాయి, కింది వాటిని పరిశీలించండి?**
i) లైంగిక పరమైన వ్యాఖ్యలు
ii) శారీరక పరిచయం, పురోగతి
iii) అశ్లీలత చూపుతున్నారు
iv) లైంగిక ప్రయోజనాల కోసం డిమాండ్ లేదా అభ్యర్థన
v) ఏదైనా ఇతర ఇష్టపడని శారీరక, శబ్ద/అశాబ్దిక ప్రవర్తన లైంగిక స్వభావం.
**పైన పేర్కొన్న వాటిలో లైంగిక వేధింపులను ఏర్పరిచేవి?**
A) ii, iii, iv, v మాత్రమే
B) ii, iv, v మాత్రమే
C) i, ii, iii, iv మాత్రమే
D) పైవన్నీ **జ: D**

**విశాఖ కోర్టు కేసు V/s రాజస్థాన్ రాష్ట్రం**
- ఇది 1997 లో విశాఖ V/s. రాజస్థాన్ రాష్ట్రం& ఇతరులు, మొదటిసారిగా లైంగిక వేధింపులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇష్టపడని లైంగిక సంజ్ఞ లేదా ప్రవర్తనగా స్పష్టంగా, చట్టబద్ధంగా నిర్వచించబడ్డాయి, ఎ) లైంగిక వ్యాఖ్యలు బి) శారీరక పరిచయం, పురోగతి సి) అశ్లీలతను చూపడం డి) లైంగిక ప్రయోజనాల కోసం డిమాండ్ లేదా అభ్యర్థన ఇ) ఏదైనా ఇతర ఇష్టపడని శారీరక, శబ్ద/అశాబ్దిక ప్రవర్తనలు లైంగిక స్వభావం కలిగి ఉంటాయి. ఈ మైలురాయి కేసులో లైంగిక వేధింపులు ప్రత్యేక చట్టవిరుద్ధమైన ప్రవర్తనగా గుర్తించబడ్డాయి. లైంగిక వేధింపుల్లో ముఖ్యమైన అంశం అవాంఛనీయ ప్రవర్తన. తద్వారా నేరస్థుని ఉద్దేశం కంటే గ్రహీతపై అటువంటి చర్యల ప్రభావం మరింత సంబంధితంగా ఉంటుందని– ఇది పరిగణిస్తుంది.

**20. జనాభాలో యువత ఉబ్బెత్తున పెరగడం గురించి కింది ప్రకటనలను పరిగణించండి**
i) 'యూత్ బుల్జ్' అనేది జర్మన్ సామాజిక శాస్త్రవేత్త జాన్ మిల్లర్ మొదట రూపొందించిన పదబంధం.
ii) 'యూత్ బుల్జ్' అనేది దేశం జనాభా పరివర్తనలో ఒక దశను వివరించడానికి ఒక పదబంధం.
iii) జనాభా పరివర్తన అంటే ఎక్కువ మంది పిల్లలు పుట్టినప్పుడు చనిపోతే, మహిళలు మునుపటిలాగే సారవంతంగా ఉంటారు.
**పైన ఇచ్చిన ఎన్ని స్టేట్‌మెంట్‌లు సరైనవి?**
A) ఒకే ఒక ప్రకటన
B) రెండు ప్రకటనలు మాత్రమే
C) మూడు ప్రకటనలు
D) పైవేవీ కాదు **జ: A**

- జనాభా శాస్త్రవేత్తలు దీన్ని 'యువత ఉబ్బరం' అని పిలుస్తారు. 1990ల్లో జర్మన్ సామాజిక శాస్త్రవేత్త గున్నార్ హీన్‌సోన్ ఒక దేశం జనాభా పరివర్తనలో ఒక దశను వివరించడానికి మొదట రూపొందించిన పదబంధాన్ని తక్కువ మంది పిల్లలు పుట్టినప్పుడు మరణించినప్పటికీ, మహిళలు మునుపటిలాగే సారవంతంగా ఉంటారు. తరువాతి రెండు మూడు దశాబ్దాల్లోథ, ఇది జనాభా వక్రరేఖలో యువత ఉబ్బెత్తుగా అనువదిస్తుంది. ఈ దృగ్విషయానికి భారతదేశం ఒక్కటే సాక్షి కాదు. ప్రపంచం మొత్తం ఎప్పుడు చిన్నది కాదు. పాపులేషన్ యాక్షన్ ఇంటర్నేషనల్ ప్రకారం, వాషింగ్టన్ ఆధారిత ప్రైవేట్ అడ్వకసీ గ్రూప్, కనీసం 62 దేశాలు ఎక్కువగా పశ్చిమాసియా, దక్షిణాసియా, ఆఫ్రికా నుంచి చాలా తక్కువ వయస్సు గల జనాభాను కలిగి ఉన్నాయి, అంటే ప్రతి ముగ్గురిలో ప్రతి ఇద్దరు వయస్సు ముప్పై కంటే తక్కువ వయస్సు గలవారు ఉన్నారు.

బి.పురుషోత్తం రెడ్డి
ఫ్యాకల్టీ
ఏమర్స్ విల్
9030925817

